# విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

● రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



కందుకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు గదులను ప్రారంభిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, అక్టోబర్ 1: విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కొత్తగూడ గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం రూ.2కోట్లతో నిర్మించిన అదనపు గదులను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌ను తల దన్నే విధంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం కేసీఆర్ పలు మార్లు తనకు సూచించిన్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8నుంచి 10వ తరగతుల్లో డిజిటల్ బోధన చేస్తున్నట్లు వివరించారు. మను ఊరు-మన బడిని ప్రవేశపెట్టి పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజల దేవెనలు బీఆర్ఎస్ ప్రభుత్వాని ఉండాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, రైతు విభాగం అధ్యక్షుడు సొలిపేట అమరేందర్‌రెడ్డి, బీసీ విభాగం అధ్యక్షుడు ఆనేగౌని పాండుగౌడ్, మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, మండల యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, కొలను విఘ్నేశ్వర్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి,గౌరెంకల రామకృష్ణ, కాసోజు ప్రశాంత్ చారి, దేశం కృష్ణారెడ్డి, కొండల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాయిచెట్టు యాదయ్య, తల్లోజు లక్ష్మణాచారి, బుగ్గరాములు, రవి, ప్రిన్సిపాల్ ఉమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ఎజెండా

మహేశ్వరం, అక్టోబర్ 1: అన్ని కులాల, వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ఎజెండా అని, తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం హర్షగూడ గ్రామంలో మంఖాల్ నుంచి హర్షగూడ వరకు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం పేదలకు 75 గజాల ఇండ్ల పట్టాలను ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా ఆంధ్యానాయక్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామానికి రోడ్డు సౌకర్యం కావాలని అడుగగా వారికి రూ.5కోట్టు కేటాయించి సీసీ రోడ్డును వేయడం జరిగిందని అన్నారు. గ్రామాభివృద్ధికి సీఎం కేసీఆర్ రూ.25కోట్లు మంజూరు చేశారని తెలిపారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి 25 ఎకరాల స్థలాన్ని తీసుకుంటున్నామని అన్నారు. అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలను అందజేస్తామని అన్నారు. తెలంగాణలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్లను ఇచ్చి తాగు నీటి కష్టాలను తీర్చడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు కుల, మత రాజకీయాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు తగిన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీతా ఆంధ్యానాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్, ఎంపీటీసీ విజయ్‌కుమార్, ఉపసర్పంచ్ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.



హర్షగూడలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి



పేదలకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

## ప్రశాంతంగా ముగిసిన మిలాద్-ఉన్-నబి ర్యాలీ

పహాడీషరీఫ్, అక్టోబర్ 1: మిలాద్-ఉన్-నబి సందర్భంగా ఆదివారం ఉదయం ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీ ప్రశాంతంగా ముగిసింది. జల్‌పల్లి మున్సిపలిటీ పరిధిలోని సాదత్‌నగర్ నుంచి ఉదయం 9 గంటలకు ప్రారంభమైన మిలాద్-ఉన్-నబి ర్యాలీ ఉస్మాన్‌నగర్, షాహీన్‌నగర్ మీదుగా పహాడీషరీఫ్ దర్గాకు చేరుకుని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి చార్మినార్‌కు మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరారు. మహేశ్వరం జోన్ ఏసీపీ శ్రీనివాస్, పహాడీషరీఫ్, బాలాపూర్ సీఐలు వెంకట్‌రెడ్డి, సతీశ్ భారీ బందోబస్తు నిర్వహించారు. ఎప్పటికప్పుడు సిబ్బందికి సూచనలు ఇస్తూ ర్యాలీ పూర్తయ్యే ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న మత బోధకులు, నాయకులు మట్లాడుతూ.. మహ్మద్ ప్రవక్త శాంతి ప్రవచనాలు మానవాళికి మార్గదర్శకం అన్నారు. ప్రవక్త ఆదేశాలు మానవ సమాజం శాంతి స్థాపన కోసం ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మధుసూదన్, సైదులు, శ్రీనివాస్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



సాదత్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

కందుకూరు, అక్టోబర్ 1 : పరిసరాల పరిశుభ్రత పాటించాలని జైత్వారం గ్రామ సర్పంచ్ ఎర్రబైరు సదాలక్ష్మి భర్త బీఆర్ఎస్ పార్టీ నాయకులు పుల్లారెడ్డి తెలిపారు. ఆదివారం హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వరంలో శ్రమదానం నిర్వహించారు. గ్రామంలో పరిరాలను పంచాయతీ పాలకవర్గంతో కలిసి యువకులు పరిసరాలను, వీధులతో పాటు రోడ్లను శుభ్రం చేశారు. మాజీ సర్పంచ్ మహేందర్, వార్డు మెంబర్లు సంతోష యాదగిరి, సిద్దేశ్వర్‌గౌడ్, శ్రీను అంజి, రాజు, లక్ష్మణ్, నవీన్, కార్తీక్, గ్రామస్తులు పాల్గొన్నారు.



రోడ్లను శుభ్రం చేస్తున్న పాలకవర్గం, యువకులు

## ముగిసిన 'స్మార్ట్ ఇండియా హాకథాన్-2023' వర్క్‌షాప్

అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 1 : మండలంలోని పిగ్లీపూర్‌లో గల అన్నమాచార్య శాస్త్ర సాంకేతిక కళాశాలలో కేంద్ర ప్రభుత్వం, కొన్ని రాష్ట్రాల 21 డిపార్టుమెంట్ల సమన్వయంతో ఐదు రోజులుగా చేట్టిన స్మార్ట్ ఇండియా హాకథాన్ -2023 పేరుతో నిర్వహించిన వర్క్‌షాప్ ఆదివారం ముగిసింది. 24 గంటల హాకథాన్ కార్యక్రమాలను పైథాన్ తోడాటా సైన్స్ అనే అంశం పై బ్రెయిన్ విజన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సహకారంతో నిర్వహించినట్లు వారు తెలిపారు. వర్క్‌షాపులో 155 మంది విద్యార్థులు, 21 విభాగాలు పాల్గొన్నాయన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జాతీయ స్థాయిలో గుర్తించడానికి ప్రోత్సహించిన కళాశాల యాజమాన్యం కళాశాల చైర్మన్ చొప్పా గంగిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చొప్ప అభిషేక్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పి వి కృష్ణమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వర్క్‌షాప్‌లో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

# బీఆర్ఎస్ జోష్

## ఆదివారం అందరినీ కలుస్తూ.. ప్రచారంలో దూసుకుపోతూ..

### బీఆర్ఎస్‌ను గెలిపించాలని నేతల ఇంటింటి ప్రాచారం



సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కరపత్రాలతో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు ఆనంద్‌రాజ్ తదితరులు



ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ స్టిక్కర్లను అంటిస్తున్న దృశ్యం

ఎల్బీనగర్, అక్టోబర్ 1: ఎన్నికల రణరంగం దగ్గర పడుతున్న తరుణంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మరింత దూకుడు పెంచుతున్నది. ప్రతిపక్ష పార్టీల నుంచి ఇంకా అభ్యర్థుల క్లారిటీ కూడా రాకుండా అయోమయంలో మునిగి తేలుతుండగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాత్రం డివిజన్లు.. బూత్‌ల వారీగా ప్రచార వ్యూహంతో దూసుకుపోతున్నారు. ప్రధానంగా ఆదివారం ప్రతి ఒక్కరూ ఇంట్లో ఉంటారు. ఈ అవకాశాన్ని సద్వినియోం చేసుకోవాలన్న లక్ష్యంతో ఎల్బీనగర్ నియోకవర్గంలోని 11 డివిజన్లలోని బూత్ కమిటీల బీఆర్ఎస్ నాయకులు తమ పరిధిలో ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రతిరోజు 50 నివాసాలను లక్ష్యంగా చేసుకుని కరపత్రాలను పంచుతూ, డోర్ స్టిక్కర్లు వేస్తూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆదివారం కావడంతో ఎక్కువ ఇండ్లను తిరిగే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కలిసిన ఓటర్లకు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, వారి కాలనీలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీని ఇంటి పార్టీగా పేర్కొంటూ మద్దతును కూడగడుతున్నారు. ఈ క్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కాలనీల్లో గులాబీ పార్టీ సైనికుల ప్రచార పర్వంతో నిండిపోయింది. ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా సాగుతున్న ప్రచార పర్వానికి ప్రజల నుంచి కూడా అనూహ్య స్పందన లభిస్తోంది. కాలనీల సంక్షేమ సంఘాల వారు కూడా మూకుమ్మడిగా తమ మద్దతును ప్రకటిస్తున్నారు. తమ కాలనీల్లో చేసిన అభివృద్ధికి తామంతా బీఆర్ఎస్‌కు ఓటు వేస్తామని, ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డిని గెలిపిస్తామని పేర్కొంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం ప్రచారాన్ని ఉధృతం చేయడం ద్వారా ప్రజలను ఎక్కువమందిని కలుసుకునే పనిలో పార్టీ శ్రేణులు నిమగ్నమయ్యారు.

## వయో పౌరులు మన సామాజిక సంపద



80ఏండ్లు నిండిన వయో పౌరులను సన్మానిస్తున్న డీసీ, తాసీల్దార్ తదితరులు

వనస్థలిపురం, అక్టోబర్ 1: జీవతంలో ఎన్నో అనుభవాలతో ఉన్న వయో పౌరులు మన సామాజిక సంపద అని జీహెచ్ఎంసీ డీసీ రవీందర్‌కుమార్, హయత్‌నగర్ తాసీల్దార్ సునీత అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ వైదేహినగర్ నార్త్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. వయో వృద్ధుల నుంచి నేటి తరం ఎంతో నేర్చుకోవాలన్నారు. అనంతరం 80 ఏండ్లు నిండిన వారిని ఘనంగా సన్మానించారు. ఎన్నికల సమయంలో 80 ఏండ్లు నిండిన వారికి పోస్టల్ బ్యాలెట్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింహ, కాలనీ అధ్యక్షుడు పోగుల రాంబాబు, రాజేందర్‌రెడ్డి, లక్కరాజు ప్రశాంత్, శ్రీనివాస్, వేణుగోపాల్, ప్రసాద్, రామిరెడ్డి, రామ్మోహన్, ఆదిత్య, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.